# మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి



- పీహెచ్‌సీ, ఉన్నత పాఠశాలలకు శంకుస్థాపన చేయనున్న మంత్రులు
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**సంగారెడ్డి, నవంబర్ 2 (సిరి న్యూస్) :**పటాన్చెరువు మండలం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు టు బిహెచ్కె కాలనీ ని ఆదివారం జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ తో కలిసి సందర్శించారు. కొల్లూరు టు బిహెచ్కె లో సీఎస్సార్ నిధులతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉన్నత పాఠశాల పార్క్ నిర్మాణం పనులకు సోమవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ లు శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ తో కలిసి కొల్లూరు టు బిహెచ్కె కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రుల శంకుస్థాపన చేయనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉన్నత పాఠశాల, పార్క్ స్థలాలను కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ ఎమ్ డి లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సోమవారం జరగనున్న మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా టు బిహెచ్కె లో నివాసం ఉంటున్న లబ్ధిదారులతో కలెక్టర్ గృహనిర్మాణ శాఖ ఎమ్ డి లు సమావేశమయ్యారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు టు బిహెచ్కె ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ ఎమ్ డి,లు లబ్ధిదారులకు తెలిపారు. సోమవారం జరగనున్న శంకుస్థాపన సందర్భంగా భారీ బహిరంగ సభ ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ చలపతిరావు, డిఇఓ వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# మాజీ మంత్రిని పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు

**తూప్రాన్ నవంబర్ 2 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ నాయకులు ఇటీవల మాజీ మంత్రీ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి సత్యనారాయణ గారు మృతి చెందినా విషయం ఆదివారం రోజు తూప్రాన్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ నాయకులు తూప్రాన్ తొలి మాజీ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్ కౌన్సిలర్ లు పద్మ మల్లేష్ ఉమా సత్య లింగం లావణ్య దుర్గారెడ్డి అరుణ వెంకట్ గౌడ్ నాయకులు బాబుల్ రెడ్డి సత్తార్ నర్సింగ్ నాగేందర్ రెడ్డి ప్రవీణ్ శ్రీనివాస్ రాము మహేందర్ బాల్ రాజు నాయకులు కార్యకర్తలు హైదరాబాద్ తన నివాసంలో కలిసి హరీష్ రావు గారి తండ్రి సత్యనారాయణ గారి చిత్రపటానికి నివాళులర్పించి మాజీ మంత్రి హరీష్ రావు గారిని పరామర్శించారు

## జూబ్లీహిల్స్ అభివృద్ధి కొనసాగాలంటే

# బీఆర్ఎస్ అభ్యర్థి గెలవాలి

- ఉప ఎన్నికల్లో భాగంగ ఎర్రగడ్డ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం
- జనగాం ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డితో కలిసి ఆదర్శ్ రెడ్డి ప్రచారం



**అమీన్ పూర్, నవంబర్ 2 (సిరిన్యూస్) :**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగ ఆదివారం జనగాం ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి తో కలిసి ఎర్రగడ్డ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన పటాన్ చేరు బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభివృద్ధి కొనసాగాలంటే ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం అత్యంత కీలకమని, ఈ ఎన్నిక ఫలితం తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ప్రజలను మోసం చేసిందని తెలిపారు. తదనంతరం మైనార్టీ మహిళలతో నిర్వహించిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సల్మాన్ మాట్లాడుతూ తన నామినేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే రద్దు చేసిందని మైనార్టీలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని బిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పథకాల గుర్తు చేస్తూ ఆ సమయంలో నీటి బిల్లులు మాఫీచేయబడినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వ కాలంలో మళ్ళీ బిల్లులు వస్తున్నాయని ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంటా అంజయ్య యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి జిన్నారం మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి స్థానిక నాయకులు, బూత్ ఇన్చార్జులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



